పంటలపై రైతులకు సూచనలు

విశాలాంధ్ర-మద్దిపూడి : మండలంలోని పన్నూరు గ్రామ రైతు భరోసా కేంద్ర పరిధిలో రైతులకు వారు సాగు చేసే పంటలపై జిల్లా వనరుల కేంద్రం ఒంగోలు వారు శిక్షణా కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. స్థానిక మండల వ్యవసాయ అధికారి సిహెచ్ వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. జిల్లా వ్యవసాయ వనరుల కేంద్రం నుండి వచ్చిన అధికారులు శైలజ, వెంకట శేషమ్మ రైతులకు వివిధ పంటలపై తీసుకోవలసిన సమగ్ర పద్ధతులపై వివరణ ఇచ్చారు విత్తన శుద్ధి, జీవన ఎరువు వాడకం, పచ్చి రొట్టె, ఎరువుల వాడకం పై రైతులకు వివరణ ఇచ్చారు వ్యవసాయ అధికారి శేషమ్మ, కంది, మినుములు శనగ పొగాకు మిరప సాగులపై, వచ్చే పురుగుల తెగుళ్ల నివారణ గురించి వివరించారు ఈ కార్యక్రమంలో పన్నూరు గ్రామ పన్నూరు గ్రామం వ్యవసాయ సహాయకులు కే రవిచంద్రారెడ్డి, గ్రామ సర్పంచ్ శీలం వెంకట్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ప్రకాశం జిల్లా

ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాలను నిర్వహించాలి

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : నవంబరు 1వ తేదీన జరిగే 68వ "ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాలను ఘనంగా నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లను చేయాలని జాయింట్ కలెక్టర్ కె. శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. ఈ ఏర్పాట్లపై సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో సోమవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబరులో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒంగోలు సి.వి.ఎన్. రీడింగ్ రూమ్ సమీపంలోని శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి పుష్పాలంకరణ, కలెక్టరేట్లో జెండా ఆవిష్కరణ, స్పందన హాలులో సాంస్కృతిక వేడుకలు, కార్యక్రమాల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను సమన్వయంతో చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమాలలో పాల్గొనేందుకు ప్రముఖులకు ఆహ్వాన పత్రాలు పంపించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఏ.ఎస్.పి. అశోక్ బాబు, ఆర్.డి.ఓ. విశ్వేశ్వరరావు, డి.ఎస్.ఓ. ఉదయ భాస్కర్, డి.ఈ.ఓ. సుబ్బారావు, మెప్మా పి.డి. రవికుమార్, డి.ఐ.పి.ఆర్.ఓ. కె.గ్రేస్ లినోర, తదితర అధికారులు పాల్గొన్నారు.

జెడ్పీటీసీ చైర్మన్ వెంకాయమ్మ పాఠశాల తనిఖీ

విశాలాంధ్ర-దర్శి: జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ సోమవారం దర్శి మండలం తూర్పు చౌటపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల రికార్డ్స్ పరిశీలించారు. అనంతరం 10 మంది విద్యార్థులతో ముచ్చటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యా ర్థులు చదువుపై ప్రత్యేక పెట్టాలని సూచించారు.అధ్యాపక సిబ్బంది సరిగా పాఠశాలకు వస్తున్నారా జగనన్న విద్యాకానుక అందిందా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు భోజనం స్వయంగా వడ్డించి వారితో కలిసి భోజనం చేశారు. విద్యార్థులు శామంత పూడి నుండి తూర్పు చౌటపాలెం బస్ కావాలని అడగగా వెంటనే జిల్లా ఆర్టీసీ రీజినల్ మేనేజర్‌తో మాట్లాడి బస్ ఏర్పాటు చేయలని ఆదేశించారు. పాఠశాల గ్రౌండ్ సమస్యలు వున్నా యని చెప్పగా వాటిని కూడా త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. గ్రామ సచివాలయం సిబ్బంది తమ సచివాలయంకు సిమెంట్ రోడ్ ఏర్పాటు చేయ మని వినతి పత్రం ఇవ్వగా త్వరలోనే సిమెంట్ రోడ్ మంజూరు చేస్తామని హామీ ఇవ్వడం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికా రులు రఘు రామ య్య, రమాదేవి ఇన్‌ఛార్జ్ హేఎం రమణయ్య, సర్పంచ్, ఎంపీటీసీ, గ్రామ నాయకులు భాస్కర్,రాజ,రవి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా భారీ ర్యాలీ

విశాలాంధ్ర-తాళ్లూరు : నియోజకవర్గ కేంద్రమైన దర్శి నందు మంగళవారం భారత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ 39వ వర్ధంతి సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని ప్రకాశం జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మండలంలోని విఠలాపురం గ్రామానికి చెందిన కైపు వెంకటకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. భారతదేశ మొదటి మహిళ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా నియోజకవర్గ కేంద్రమైన దర్శి లోని పొదిలి రోడ్డులో గల ఆర్టీవో కార్యాలయం నుండి గంగవరం రోడ్డులో గల బొమ్మల సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని, అనంతరం ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి దర్శి నియోజకవర్గంలోని అన్ని మండలాలలో గల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు ర్యాలీని జయప్రదం చేయాలని తెలిపారు.

పిచ్చయ్యకు సన్మానం అబ్దుల్ గఫార్

విశాలాంధ్ర-కనిగిరి : దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య సోమవారం కనిగిరికి రావడంతో మున్సిపాలిటీ చైర్మన్ అబ్దుల్ గఫూర్ శాలువాతో పూలమాలతో ఘనంగా సత్కారంచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు దాసరి మురళి బొట్టు శ్రీనివాసులు పాల్గొన్నారు.

వరి పంట క్షేత్ర పరిశీలన

విశాలాంధ్ర-గిద్దలూరు : మండలంలోని ఉయ్యాలవాడ రైతు భరోసా కేంద్రం పరిధిలోని సూరేపల్లి గ్రామంలో సహాయ వ్యవసాయ సంచాలకులు డి.బాలాజీ నాయక్, మండల వ్యవసాయ అధికారి గిద్దలూరు విజయ భాస్కర్‌రెడ్డిలు వరి పంట క్షేత్ర పరిశీలన గావించారు. మండలంలో వరి పంట 642 ఎకరాల్లో సాగులో ఉన్నదని, ప్రస్తుతం పొట్ట మరియు ఈనే దశలో ఉన్నదని ప్రస్తుతం వరి పంటలో అక్కడక్కడ అగ్గి తెగులు గమనించడం జరిగింది. ఈ తెగులు 3 దశల్లో వ్యాప్తిచెందును నల్లని అంచులతో, కోలాకారం నుండి గుండ్రటి తెల్లని చుక్కలు ఏర్పడతాయి.ఇవి క్రమేపి పెద్దవి అయ్యి ఆకులు అన్నీ మాడినట్లు అవుతాయి. కణుపులు కూడా లక్షణాలను చూపుతాయి.చివరి దశలో కణుపులు విరిగి తాలు గింజలు ఏర్పడతాయి. ఈ తెగులు నివారణ కు ఐసోప్రొథయోలిన్ 40% (ఫ్యుజివన్) ఎకరాకు 400 మి. లీ పిచికారీ చేసిన యెడల సమర్ధవంతంగా అరికట్టవచ్చని రైతులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రైతు భరోసా సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

కృతజ్ఞతగా మొక్కుబడి

శ్రీశైలానికి పాదయాత్రగా బయలుదేరిన యువకులు

విశాలాంధ్ర-ముండ్లమూరు : ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని జే పంగులూరు మండలం రేణింగివరం గ్రామం గతంలో కక్షలు కార్పన్యాలతో ఉడికి పోయేది. నిత్యం ఘర్షణలకు మారుపేరు కావడం ఫ్యాక్షన్ గ్రామంగా ముద్ర పడింది. ఈ నేపథ్యంలో పోలీస్ స్టేషన్లోను జే పంగులూరు మండల కేంద్రం నుండి రేణింగవరంకు మార్చారు. అయితే తరాలు మారాయి. దీంతో కక్ష లు కార్పన్యాలు వీడి గ్రామం శాంతి బాట పట్టింది. కోర్టులు సైతం వారి కేసులను కొట్టివేసింది. దీంతో కొంత ఉపశమనం కలిగి గ్రామస్తులు శాంతి వైపు మొగ్గు చూపారు. గ్రామంలో అందరూ కలిసి ఐక్యంగా త్రిశక్తి దేవాలయంను నిర్మించారు. గ్రామంలో ఇటువంటి ప్రశాంతత వాతావరణం వస్తుందని ఊహించని వారి మనసులు ఎంతో ఆనందంతో తేలియాడాయి. దీంతో యువకులు దేశభక్తి బాట పట్టారు. రేణింగివరం గ్రామం నుండి శ్రీశైలం నకు పాదయాత్ర చేస్తూ ముండ్లమూరు మండలంలోని చేరుకున్నారు. ఈ సందర్భంగా ముండ్లమూరు విశాలాంధ్ర విలేఖరి మాట మంతి కలపగా గతాన్ని నెమరు వేసుకుంటూ నేటి పరిస్థితికి ఆనందం వ్యక్తం చేస్తూ స్వామివారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పాదయాత్రలో బోరెడ్డి ఓబుల్ రెడ్డి, అంబటి వెంకటేశ్వర రెడ్డి, ఎల్లాల సతీష్ రెడ్డి, మోదుగుల శివారెడ్డి, ఎల్లాల హరికృష్ణ, పచ్చవ శివ పార్వతి, తదితరులు ఉన్నారు.

పేటేరులో సీసీ రోడ్డుకు శంకుస్థాపన

విశాలాంధ్ర - రేపల్లె : మండలంలోని పేటేరు గ్రామంలో పలు అభి వృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు గ్రామ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కనపర్తి రవికిరణ్ అన్నారు. మండల పరిషత్ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రవికిరణ్ మాట్లాడుతూ ఎంపీ మోపిదేవి వెంకటరమణ రావు చొరవతో గ్రామం అభివృద్ధి బాటలో పయనిస్తోందన్నారు. ఇప్పటికే పలు సీసీ రోడ్డులను వేసినట్లు తెలిపారు. గ్రామా అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయటం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మోపిదేవికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు మేడికొండ సుధాకర చంద్రహాస రావు, పంచాయతీ కార్యదర్శి పుష్ప కుమారి, మాజీ ఎంపీటీసీ సభ్యులు రావు ప్రభాకర్ రావు, వార్డు నెంబర్లు వైఎస్ఆర్సీపీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

'స్పందన' అర్జీలను పరిష్కరించాలి

కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : స్పందన అర్జీలను నిర్ణీత వ్యవధిలోగా కచ్చితంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని స్పందన హాలులో స్పందన, డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో ప్రజల నుంచి ఆయన ఫిర్యాదులు, విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కరెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో సుమారు 325 అర్జీలు వచ్చాయన్నారు. ప్రజలు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలని ఆయన స్పష్టం చేశారు. స్పందనలో వచ్చిన ప్రతి అర్జీ కచ్చితంగా పరిష్కారం మవ్వాలన్నారు. అర్జీల పరిష్కారంలో సహేతుకత ముఖ్యమని చెప్పారు. పిటిషన్లు రీఓపెన్ కాకుండా చూడాలని ఆయన అన్నారు. సమస్యను పరిష్కరించలేని పక్షంలో అందుకు గల కారణాలను అర్జీదారులకు వివరించా లన్నారు. స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుం టామని ఆయన హెచ్చరించారు. ముందుగా డయల్ యువర్ కలెక్టర్ కార్య క్రమంలో కలెక్టర్ ప్రజలు ఫోన్లో ప్రస్తావించిన సమస్యల పరిష్కారా నికి చర్యలు తీసుకోవాలని జిల్లా, మండల స్థాయి అధికారులను ఆదేశించారు. వీటిపై అప్పటికప్పుడే సంబంధిత అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. కురిచేడు మండలం పెద్దవరం గ్రామం నుంచి జి. గురుస్వామి ఫోన్ చేశారు. సర్వీసు ఇనాం భూమి సర్వే నెం.168-3లోని తన 9.52 సెంట్ల భూమిని ఆక్రమించారని.. న్యాయం చేయా లని కలెక్ట రును కోరారు. ఈ విష యంపై సమగ్ర విచారణ జరిపి సమస్యను పరిష్కరించాలని కురి చేడు మండల తహశీల్దారును కలెక్టర్ ఆదేశించారు. జరుగుమల్లి మండలం వాలేటిపాడు గ్రామం నుంచి జి. వెంకాయమ్మ ఫోన్ చేశారు. సర్వే నెం. 166కు సంబంధించి ఎస్. పి. కాలనీకి స్థలాన్ని కేటాయించారవి, విస్తీర్ణంలో తేడా ఉందని సరి చేయాలని కలెక్టరు" కోరారు. ఈ విషయం పై కలెక్టర్ స్పందిస్తూ ఈ సమ స్యను వెంటనే పరిష్కరించాలని జరుగుమల్లి మండల తహశీల్దారును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె. శ్రీనివా సులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఉమా దేవి, గ్లోరియా. లోకేశ్వరరావు, వరకుమార్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఈ.వీ.ఎం. గోదాములను సందర్శించిన కలెక్టర్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : పార్లమెంటు నియోజక వర్గానికి జరిగే ఎన్నికలలో వినియోగించే వి.వి.ప్యాట్లు, కంట్రోల్-యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లకు సంబంధించిన ఫస్ట్ లెవల్ చెకింగ్ (ఎఫ్.ఎల్.సి.) పూర్తి అయినట్లు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ చెప్పారు. సోమవారం ఆయన స్థానిక మామిడిపాలెంలోని ఈ.వి.ఎం. గోదాములను సందర్శించి ఎస్.ఎల్.సి. కొనసాగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పకడ్బందీగా ఎఫ్.ఎల్.సి. నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎఫ్.ఎల్.సి. పూర్తి అయిన ఈ.వి.ఎం.లను మరో గోదాములో సురక్షితంగా భద్రపరు స్తున్నట్లు తెలిపారు. సోమవారం నుంచి అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఈ.వి.ఎం.ల ఎఫ్.ఎల్.సి. ప్రారంభించామన్నారు. ఈ మొత్తం ప్రక్రి యను నవంబరు 10 నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పునరుద్ఘాటించారు. ఎఫ్.ఎల్.సి. ప్రక్రియతో పాటు ఈ ప్రాంగణం మొత్తాన్ని సి.సి. టి.వి.లతో నిఘా పెట్టామ న్నారు. మొబైల్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను ఈ ప్రాంగణంలోకి అనుమతించడం లేదని, ఎఫ్.ఎల్.సి.లో పాల్గొంటున్న సిబ్బందికి ప్రత్యేక గుర్తిం పు కార్డులు ఇచ్చి కుణ్ణంగా తనిఖీ చేసిన తరువాతే లోపలికి అనుమతిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట డి.ఆర్ ఆర్.శ్రీలత. ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, ఇతర అధికారులు ఉన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే కేపీ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-మార్కాపురం : వైసీపీ శాసనసభ్యులు కేపీ నాగార్జునరెడ్డి పుట్టినరోజు సందర్భంగా సోమవారం జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అర్ధరాత్రి వైసీపీ అభిమానులు ఎమ్మెల్యే కేపీ చేత కేక్‌ను కట్ చేయించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీని కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఎం షంషీర్‌అలీబేగ్, ఎంఎస్ఎంఈ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ మేడా బద్రీనాథ్, మునిసిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాల మురళీకృష్ణ, వైసీపీ పట్టణాధ్యక్షులు మునిసిపల్ వైస్ చైర్మన్ ఎస్‌కె ఇస్మాయిల్, సీహెచ్ అంజమ్మ శ్రీనివాస్, ఎంపీపీ పోరెడ్డి అరుణా చెంచిరెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, వైసీపీ పట్టణ ప్రధాన కార్యదర్శులు బొగ్గరపు శేషయ్య, పత్తి రవిచంద్ర, మునిసిపల్ కౌన్సిలర్లు బుశ్శెట్టి నాగేశ్వరరావు, కె నగేష్, డి హర్షితబాబి, మునిసిపల్ కో ఆప్షన్ సభ్యులు గుంటక వనజాక్షి చెన్నారెడ్డి, పఠాన్ అమీరుల్లాఖాన్, వైసీపీ నాయకులు బట్టు జనార్ధన్, మునిసిపల్ కమిషనర్ గిరికుమార్, డీఈ ఎస్‌కె సుభాని, ఏఈ ఆదినారాయణ, సీఐలు ఎం భీమానాయక్, కె రాఘవేంద్ర పలువురు ఎస్ఐలతో పాటు కార్యకర్తలు ఉన్నారు.

కనిగిరిలో గెలిచేది నేనే..అధికారం చేపట్టేది నేనే !

మాజీ ఎమ్మెల్యే ఉగ్ర

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి నియోజక వర్గంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిచేది నేనే.. అధికారం చేపట్టేది నేనేనని.. మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్, ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అఖండ విజయం సాధించి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు అధికార పగ్గాలు చేపడతారన్నారు. రాక్షస పాలనను అంతమొందించేందుకు ఈరాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. స్థానిక అమరావతి గ్రౌండ్స్ లో సోమవారం తెలుగు దేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. తొలుత నియో జకవర్గ పరిశీల కులు గంగోదు నాగేశ్వరరావు, ఉగ్ర నరసింహారెడ్డి కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉగ్ర మాట్లాడుతూ కొత్తగా ఓటర్ జాబితా వచ్చిన దృష్ట్యా ఓటర్ జాబి తాను పరిశీలించుకోవాలని, ఓటర్ లిస్టులో మార్పులు గమనించాలి. డబ్లింగ్, ఒకే నంబర్ మీద ఎక్కువ ఓట్లు ఉన్నాయేమో పరిశీలించుకోవాలన్నారు.

జన సేన పార్టీ నాయకులతో కలుపు కొని భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు నాయుదును ఇరికించి జైలుకు పంపడం వల్ల చంద్రబాబుకు దేశ విదేశాల్లో మద్దతు లభించడం చూస్తుంటే చంద్ర బాబు ఆదరణ ఇట్టే అర్థం అవుతుందన్నారు. మార్పు ప్రజల్లో వచ్చింది.ప్రజల్లో వచ్చిన వ్యతిరేకతను ఎవరూ అడ్డుకోలేరు. సమావేశంలో మండల పార్టీ అధ్య క్షులు తమ్మినేని శ్రీనివాస్‌రెడ్డి, సంబల వెంకటేశ్వర్లు, ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, పువ్వాడి బ్రదర్స్, సుబ్బారెడ్డి క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, వార్డు అధ్యక్షులు, యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు, బూత్ ఇన్‌ఛార్జ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

మళ్లీ ట'మోత'.. 'ఉల్లి' ఘాటు

విశాలాంధ్ర-కొమరోలు : వర్షాభావ పరిస్థితుల కారణంగా సాగు తగ్గడంతో రాష్ట్రంలో ఉల్లి, టమాటా ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. ఈ నెల 1న విజయవాడలో కిలో ఉల్లి ధర రూ.30 ఉండగా, ప్రస్తుతం రూ.55కు చేరింది. కిలో టమాటా ధర 16 నుంచి 30కి చేరింది. ఇతర రాష్ట్రాల్లోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది. రానున్న రోజుల్లో ఉల్లి ధర రూ.100 పలికే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ధరల నియంత్రణకు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఆటో, బైకు ఢీకొని - ఒకరికి గాయాలు

విశాలాంధ్ర-దొనకొండ: ఆటో-బైకు ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన మండల ంలోని గంగదేవి పల్లి సమీపంలో సోమవారం జరిగింది. తెలిసిన వివరాలు ప్రకారం.. కొచ్చెర్లకోట పంచాయతీ పరిధిలోని కట్ట కింద పల్లి గ్రామానికి చెందిన కాటే పెద్ద పోలయ్య ద్విచక్ర వాహనంపై దర్శి నుండి వస్తూ ఎదు రుగా వస్తున్న ఆటోను ఢీకొన్నాడు. దీంతో పెద్ద పోలయ్య తలకు తీవ్ర గాయమైంది. సమా చారం మేరకు 108 సిబ్బంది దర్శి ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా మెరుగైన వైద్యం నిమిత్తం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.

రికార్డులు అందుబాటులో ఉండాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంనకు సంబంధించి ఏడు రకాల రికార్డులు అందుబాటులో ఉండాలని ఉపాధి పథకం కనిగిరి ఏపీ డి రాజారావు అన్నారు. స్థానిక ఉపాధి కార్యాలయంలో సోమవారం ఎంపీడీవో ఎన్ వి ఎల్ హనుమంతరావు అధ్యక్షతన ఉపాధి సిబ్బందితో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామసభ నిర్వహించేటప్పుడు పనులకు సంబంధించిన ఏడు రకాల రికార్డులు అందుబాటులో ఉంచుకొని ఆ పనులకు సంబంధించిన వివరాలను రికార్డుల్లో పొందుపరచాలని తెలిపారు. పనుల వివరాలను నమోదు చేసిన రికార్డులను సంబంధిత కార్యాలయంలో అందజేయాలని తెలిపారు. పాత రికార్డులు లేనప్పుడు కొత్త రికార్డులు ఏర్పాటు చేసుకొని పనుల వివరాలను నమోదు చేయాలన్నారు. గ్రామ సభ రికార్డు, జాబ్ కార్డులు రికార్డు, పనుల నిర్వహణ రికార్డు, ఫిర్యాదుల రికార్డు, పనుల రికార్డు, పనికి సంబంధించిన పేమెంట్ రికార్డు, పూర్తి చేసిన పనులు వివరాల రికార్డు, అందుబాటులో ఉంచుకోవాలని తెలియజేశారు. ప్రతి పంచాయ తీలో రికార్డు నిర్వహణ తప్పనిసరిగా ఉండాలని లేనిచో చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ మురళి, ఈసీ ప్రసాద్, సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఆక్రమణల నుండి భూమిని కాపాడండి

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని పసుపు గళ్ళు గ్రామంలో మాజీ సైనికులకు ప్రభుత్వం కేటాయించిన భూములను కాపాడాలని కోరుతూ స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్ర మంలో ఇరువురు అర్జీ అందజేశారు. మాజీ సైనికులు గంట రాజేష్, కుమ్మిత వెంకటసుబ్బారెడ్డి లు స్థానిక తహసి ల్దార్ మహమ్మద్ నయీమ్ అహ్మద్‌కు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు తహసిల్దార్‌తో మాట్లాడుతూ బాపట్ల జిల్లా కారంచేడు మండలం స్వర్ణ గ్రామానికి చెందిన గంటా రాజేష్ అను నేను 17 సంవత్స రాలుగా భారత ఆర్మీలో పని చేశానని, రిటైర్మెంట్ సందర్భంగా ప్రభుత్వం ముండ్లమూరు మండలంలోని పసుపు గల్లు గ్రామంలో సర్వే నెంబరు318-45లో 2ఎకరాల భూమిని 26-12-2013 సంవత్సరంలో పట్టా ఇచ్చి పట్టాదారు పాస్ పుస్తకం మంజూరు చేసి ఉన్నారని తెలిపారు. అదేవిధంగా ప్రకాశం జిల్లా తాళ్లూరు మండలం తురకపాలెం గ్రామానికి చెందిన కుమ్మెత వెంకట సుబ్బారెడ్డి అను నేను భారత ఆర్మీలో 17 సంవత్సరాలుగా సైనికుడుగా పనిచేసి, పదవి విరమణ సందర్భంగా ప్రభుత్వ26-12-2013 వా సంవత్స రంలో సర్వే నెంబర్313- 44 లో రెండు ఎకరాల భూమికి పట్టా ఇచ్చి పట్టాదారు పాస్ పుస్తకం కూడా మంజూరు చేశారని తెలిపారు. ఆ భూమి లో పంటలు వేస్తున్నామని తెలిపారు. గ్రామానికి చెందిన కొందరు మా భూమిని దున్ని మాకు రాకుండా చేయాలని ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. మాభూమి నీ దున్న న వారిపై చర్యలు తీసుకొని మా భూమి మాకు ఇప్పించాలని తహసిల్దార్ను ఆవేదనతో వేడుకున్నారు.

ఢిల్లీకి బియ్యం తరలింపు

విశాలాంధ్ర-ముండ్లమూరు : ఆజాదీకా అమృత్ మహోత్సవం ముగింపు సందర్భంగా ముండ్లమూరు మండలంలోని 21 గ్రామపంచాయతీలలో సేకరించి బియ్యాన్ని అమృత కలశంలో భద్రపరచి దేశ రాజధాని ఢిల్లీకి తరలించారు. ఢిల్లీలోని బియ్యం కలశంలో ముండ్లమూరు మండలం బియ్యాన్ని జాతీయ కలశంలో కలిపినట్లు మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు పులిపాడు గ్రామ సర్పంచ్ ముక్కు మల్ల శ్రీనివాస్ రెడ్డి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాసరెడ్డిని ఎంపీడీవో ఎన్ వి ఎల్ హనుమంతరావు ఆఫీసు సిబ్బంది అభినందించారు.

చెరుకూరు యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

- ఏపీటీజీ డిమాండ్

విశాలాంధ్ర-ఒంగోలు : వాలంటరీ రిటైర్మెంట్ ఇవ్వమని ఎయిడెడ్ ఉపాధ్యాయులపై వత్తిడి తెస్తున్న చెరుకూరు యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్‌గిల్డ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె వెంకట్రావు, సిహెచ్ ప్రభాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని పర్చూరు మండలం చెరుకూరు గ్రామంలో ఆంధ్ర కేసరి మెమోరియల్ రెసిడెన్షియల్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు ఇద్దరు ఉపాధ్యాయులు గణితం మరియు తెలుగు పోస్టులలో పనిచేయుచున్నారన్నారు. వీరిద్దరిని ఆ పాఠశాల యాజమాన్యం వాల్ ఇంటర్ రిటర్మెంట్ ఇస్తే మీ పోస్టులను మేము భర్తీ చేసుకుంటాం అంటూ మానసికంగా ఒత్తిడికి చేస్తూ గత నాలుగు నెలల నుంచి జీతాల బిల్లుల మీద సంతకం పెట్టక ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. వారి కుటుంబ సభ్యులు దసరా సెలవల్లో కలెక్టర్ గారిని కలిసి గ్రీవెన్స్ అర్జీ ఇచ్చినా కారణంగా ప్రస్తుతం నాలుగు నెలల బిల్లుల మీద సంతకం పెట్టి మరల మీరు వాలంటరీ రిటర్మెంట్ ఇవ్వకపోతే మీ ఎస్ ఆర్ లను చించి వేస్తానని బెదిరిస్తూ ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు.జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకువెళ్లిన సమస్య పరిష్కరించడంలో కాలయాపన జరుగుతున్న దృష్ట్యా ఆర్జెడి వివిఎస్ సుబ్బారావు,డైరెక్టర్ సురేష్ కుమార్ చర్యలు తీసుకోవాలని కోరారు.

కస్తూర్బా గాంధీ పాఠశాల ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-పీసీపల్లి : మండలంలోని గాంధీ పాఠశాలను జిసిడిఓ ఎం ప్రమోద సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. సంద ర్భంగా ఆమె మాట్లా డుతూ పాఠశాలలో పిల్లలకు మెరుగైన వసతులు కల్పించాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయురాలకు భవిష్యత్ కార్యాచరణ పై అవగాహన కల్పించి పలు సూచనలు సలహాలు తెలియజేశారు. అనంతరం పలు రికార్డులను పరిశీలించి పదవ తరగతి విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈమె వెంట ప్రిన్సిపాల్ బి సుజాత ఉన్నారు.

వరి పొలాల పరిశీలన

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండలంలోని గవినివారిపాలెం పంచా యతీలో ఉన్న పుల్లాయిపాలెం, లింగాపురం గ్రామాలలో సాగు చేసిన వరి పొలాలను చీరాల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి, వ్యవసాయ సిబ్బంది పరిశీలిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేర్లీ డ్రైన్‌పై ఉన్న ఎత్తిపోతల పంపింగ్ స్కీం ద్వారా సాగు అవు తున్న నక్కలవారిపాలెం, దేవినూతల పుల్లాయపాలెం, లింగాపురంలో 800 ఎకరాలు వరి సాగు చేస్తున్నారన్నారు. నీరు సక్రమంగా అందుతుందని తెలిపారు. పొలాలు కూడా బాగానే ఎదుగుతున్నాయన్నారు. పైర్లను ఆశించు దోమ, పురుగు, తెగులు నివారణల గురించి రైతు భరోసా కేంద్రం సిబ్బంది రైతులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, ఆదర్శ రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలి

–జిల్లా ఎస్పీ మల్లికగర్గ్

స్పందన కార్యక్రమంలో అర్జీదారుల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎస్పీ మల్లికగర్గ్

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రజల నుండి వచ్చే పలు రకాల స్పందన ఫిర్యాదులను పరిష్కరించుటకు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ మల్లికగర్గ్ పోలీసు స్పందన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలోజిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల వ్రాత పూర్వక అర్జీలను ఎస్పీ స్వయంగా స్వీకరించి వారితో ముఖాముఖీ మాట్లాడి వారి ఫిర్యాదుల పూర్వాపరాలను వివరంగా అడిగి తెలుసుకుని, వాటిని చట్ట పరిధిలో త్వరితగతిన పరిష్కరి స్తామని భరోసా కల్పించారు. ఆయా ఫిర్యాదులపై ఎస్పీ సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి స్పందన పిటీషన్ల పట్ల అధిక దృష్టి సారించి పిర్యాదుదారులకు త్వరితగతిన న్యాయం అందించేలా కృషి చెయ్యాలని ఆదేశించారు. ప్రజలు వారు ఎదుర్కొంటున్న సమస్యలపై ధైర్యంగా వచ్చి ఫిర్యాదు చేస్తే, వాటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి పరిష్కారం అందించ డానికి పోలీసుశాఖ ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుందన్ని ఎస్పీ అన్నారు. స్పందన ఫిర్యాదుల్లో కొన్ని ఇలా ఉన్నాయి. తనకు వీఆర్వో ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించి ఒంగోలుకు చెందిన చెందిన షల్మా మరియు మరొక వ్యక్తి కలిసి రూ.10,00,000/- లక్షల రూపాయలు తీసుకొని ఉద్యోగం ఇప్పించకపోగా ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వకుండా మోసం చేసారని ఒంగోలుకు చెందిన ఒక వ్యక్తి ఫిర్యాదు.ఒంగోలు హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఉన్న తన ఇల్లును టీ.సుమన్ అనే వ్యక్తి అద్దెకు తీసుకుని సరిగా అద్దె చెల్లించటం లేదని, ఖాళీ చేయమంటే చెయ్య కుండా పలు విధాలుగా బెదిరిస్తున్నాడని ఒంగోలు మండలం, కొణిజేడు గ్రామానికి చెందిన ఒక మహిళ ఫిర్యాదు.

రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు పాకల విద్యార్థి రవివర్మ

విశాలాంధ్ర-సింగరాయకొండ : రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు సింగరాయకొండ మండలంపాకల పాఠశాల చెందిన విద్యార్థి స్కూల్ గేమ్స్ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు డి. రవి వర్మ ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.వి. ఎస్ ప్రసాద్ తెలిపారు. బొద్దికూరు పాడులో జరిగాయి. ఎంపి కైన విద్యార్థి డి రవి వర్మ ఈ నెల 9 నుంచి 11వరకు మన్యం జిల్లా అరకులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని పాఠశాల వ్యాయామ ఉపాధ్యా యులు పి.హజరత్తయ్య తెలిపారు. ఈ సందర్భంగా స్కూల్ గేమ్స్ సెక్రటరీలు వనజ ఉపాధ్యాయులు గ్రామస్తులు, ఊపు, పూర్వ విద్యార్థుల అసోసియేషన్ సభ్యులు సంతోషాన్ని వ్యక్తపరిచారు.

పీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుని గా శ్రీపతి ప్రకాశం ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-ఒంగోలు : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన కార్యవర్గ మొదటి సమావేశం సోమవారం రాష్ట్ర కార్యాలయం ఆంధ్ర రత్న భవన్ లో జరిగింది. కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా శ్రీపతి ప్రకాశం ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ గిడుగు రుద్రరాజు ని కలిసి పుష్పగుచ్ఛం అందించి తనకు రెండోసారి రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు గా ఇచ్చినందుకు పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు గారికి ధన్యవాదాలు తెలిపారు. శ్రీపతి మాట్లాడుతూ 46 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ లో క్రమశిక్షణ కలిగిన వ్యక్తిగా మెలిగానని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తాను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని రాబోవు ఐదు రాష్ట్రాల ఎన్నికలలో నాలుగు రాష్ట్రాల పైనే కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పడబోతున్నాయని ఈసారి కేంద్రంలో కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజును కలిసిన వారిలో రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్ ఉన్నారు.

చిల్లచెట్లు తొలగింపు

విశాలాంధ్ర-దొనకొండ: ప్రభు చారిటబుల్ డెవలప్ మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక బ్రహ్మరావుపేటలో చిల్ల చెట్లు తొలగించారు. హోసన్నా ప్రార్థన మందిరానికి వెళ్ళే సిమెంట్ రోడ్డుకు ఇరువైపులా చిల్లచెట్లు దట్టంగా పెరిగి పాదాచారులకు తీవ్ర ఇబ్బందులు పడుతుండటంతో సొసైటీ నిర్వాహకులు ఆదిమూలపు ప్రభుదాసు జెసీబీతో చిల్లచెట్లు తొలగించి శుభ్ర పరిచారు. దీంతో స్థానికులు సొసైటీ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

దారపనేనిని పరామర్శించిన బుద్ధా వెంకన్న.

విశాలాంధ్ర-పామూరు : కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్‌ను సోమవారం హైదరాబాదులోని నిహారిక ఇంటర్ లేక్ నందు తెలుగు దేశం ఉత్తరాంధ్ర నియోజకవర్గాల ఇంచార్జ్ బుద్ధా వెంకన్న పరామర్శించారు. దారపనేని ఇటీవల స్వల్ప అస్వస్థతకు గురై హైదరాబాద్‌లోని సిటిజన్ కార్పొ రేట్ హాస్పిటల్ నందు మెరుగైన వైద్యం చేయించుకుని సంపూర్ణ ఆరోగ్యంతో స్వగృహానికి చేరారన్న విషయం తెలుసుకున్న బుద్ధా వెంకన్న దారపనేని ని పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పామూరు మండలం తిర గళ్ళదిన్నె మాజీ సర్పంచ్ మల్లె బోయిన గురుబ్రహ్మం, మోపాడు తెలుగుదేశం నాయకులు తెలజాల ప్రసాదు దారపనేని ని పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసు కున్నారు.

బీటెక్ మూడో విడత కౌన్సిలింగ్ విడుదల చేయాలి

– ఏఐఎస్ఎఫ్ ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మారెడ్డి డిమాండ్

విశాలాంధ్ర-ఒంగోలు : సోమవారం స్థానిక ప్రకాశం భవనం వద్ద జరిగిన స్పందన కార్యక్రమంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ప్రకాశం జిల్లా సమితి ఆధ్వర్యంలో బీటెక్ ఇంజనీరింగ్ కోర్సులకు మూడో విడత కౌన్సెలింగ్ డేట్లను విడుదల చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బీటెక్ ఇంజనీరింగ్ కోర్సులకు సంబంధించి ఈ విద్యా సంవత్సరం మొదటి రెండవ విడత కౌన్సిలింగ్ నిర్వహించారు అందులో కేవలం 60 శాతం సీట్లు మాత్రమే భర్తీ కావడం జరిగిందని పేర్కొన్నారు మిగతా 40 శాతం సీట్లు మిగిలి ఉన్నాయని తెలిపారు. కొంతమంది విద్యార్థులు రెండవ కౌన్సిలింగ్లో సీటు వచ్చిన వారికి నచ్చని కళాశాలలో సీటు రావడంతో మూడవ కౌన్సిలింగ్ కోసం చాలామంది విద్యార్థులు ఎదురుచూస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం 40% సీట్లు ఖాళీగా ఉన్నా కూడా మూడవ కౌన్సిలింగ్ నిర్వహించకుండా స్పాట్ పేమెంట్ ద్వారా సీట్లను భర్తీ చేయాలని చూస్తుందని పేర్కొన్నారు దీనివల్ల ఒక విద్యార్థి సంవత్సరానికి లక్ష నుంచి రెండు లక్షల రూపాయల వరకు చెల్లించి సీటు కొనుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. పేద మధ్యతరగతి చదువుతున్న విద్యార్థులు ఇంజనీరింగ్ విద్యకు దూరమయ్యే పరిస్థితి వస్తుందన్నారు. తక్షణమే విద్యార్థుల భవిష్యత్తును ఆలోచించి బిటెక్ ఇంజనీరింగ్ విద్యార్థులకు మూడవ కౌన్సిలింగ్ నిర్వహించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఒంగోలు నగర కార్యదర్శి సన్నీ, నగర నాయకులు రాకేష్ పాల్గొన్నారు.

రాష్ట్ర తొగట వీర క్షత్రియ కార్యవర్గ సభ్యుడిగా.. బండి

విశాలాంధ్ర-గిద్దలూరు : రాష్ట్ర తొగట వీర క్షత్రియ యువజన సంఘం కార్యవర్గ సభ్యుడిగా మండలంలోని నరవ గ్రామ పంచాయతీ సర్పంచ్ బండి శ్రీనివాసులు ఎన్నికయ్యారు. ఆదివారం విజయవాడలో జరిగిన కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు మొడెం వీరాంజనేయ ప్రసాద్, బండి శ్రీనివాసులకు నియామక పత్రం అందజేశారు. రాష్ట్ర తొగట వీర క్షత్రియ యువజన సంఘం కార్యవర్గ సభ్యులు ఎన్నికైన బండి శ్రీనివాసులును పలువురు రాజకీయ నాయకులు, స్నేహితులు, బంధువులు, శ్రేయోభిలాషులు అభినందించారు.

దేవాలయంలో అన్నదానం

విశాలాంధ్ర-అద్దంకి ; సింగరకొండ వద్ద గల అయ్యప్పస్వామి దేవాలయంలో అయ్యప్పస్వా ములకు సోమవారం అన్నదానం ప్రారంభించారు. అద్దంకి నియోజ కవర్గ వైసీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య స్వాములకు అన్నదానం ప్రారంభించారు. గత 13 సంవత్సరాల నుంచి అయ్యప్పస్వామి దేవాలయంలో అన్నదానం నిర్వహిస్తున్నామని,4 8 రోజుల పాటు నిర్వహించనున్న అన్నదానాన్ని మాల వేసుకున్న అయ్యప్పస్వాములు, శివస్వాములు, భవానీ దీక్షాపరులు సద్వినియోగం చేసుకోవాలని అయ్యప్ప స్వామి దేవస్థానం వ్యవస్థాపక అధ్యక్షులు కాకాని రాధాకృష్ణమూర్తి తెలిపారు.

సమస్యల పరిష్కారానికే గడపగడపకు..

విశాలాంధ్ర-అద్దం కి; ప్రజాసమస్యల పరిష్కారం కోసమే గడప గడపకు మన ప్రభుత్వం కార్య క్రమమని శాప్‌నెట్ చైర్మన్ నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. జె,పంగులూరు మండలం జనకవరం గ్రామంలో సోమవారం జరిగిన ఈ కార్యక్ర మంలో కృష్ణచైతన్య పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాల ద్వారా వారు పొందిన లబ్దిని వివరించారు ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజలు,మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి చేసిందన్నారు.

క్రీడాకారులకు కిట్లు పంపిణీ

జె,పంగులూరు మండలం పంగులూరు గ్రామం మాగుంట సుబ్బరామిరెడ్డి, బాచిన నారాయణమ్మ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు గోవాలో జరిగే జాతీయ క్రీడాపోటీలకు ఎంపికైన ఏ.పి పురుషుల కోకో జట్టు క్రీడాకారులకు సోమవారం క్రీడా కిట్లను శాప్‌నెట్ చైర్మన్ నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య పంపిణీ చేశారు.

కరాటే పోటీల్లో సత్తా చాటిన విద్యాభారతి

విశాలాంధ్ర - చీరాల : విద్యాభారతి స్మార్ట్ స్కూల్ విద్యార్థులు చదువులోనే కాదు ఆటలలో సైతం సత్తా చాటుతారని విద్యా భారతి స్కూల్ కరస్పాండెంట్ మళ్ళా వాసవి చంద్రిక అన్నారు. ఈ నెల 29న జపాన్ షిటోరియో కరాటే స్కూల్ ఆధ్వర్యంలో మంగళగిరిలో నిర్వహించిన 8వ జాతీయ కరాటే పోటీల్లో సత్తా చాటిన విద్యాభారతీ స్మార్ట్ స్కూల్ విద్యార్థులను సోమవారం స్కూల్ ఆవరణలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. కరస్పాండెంట్ మళ్ళా వాసవి చంద్రిక, విజయకృష్ణ మాట్లాడుతూ ఈ పోటీల్లో వివిధ రాష్ట్రాలకు చెందిన ఆరు వందల మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొనగా ఈపురుపాలెం విద్యా భారతీ స్మార్ట్ స్కూల్‌కు చెందిన జి.భవ్యశ్రీ, టి.వినమ్రత లక్ష్మి,ఎస్కే.నాగుల్ జాను ముగ్గురు విద్యార్థులు స్వర్ణ పతకం సాధించారన్నారు. అలాగే ఏ.వెంకట సాయి, ఝాన్సీ కాంస్య పతకం సాధించారని, ఈ ఘనవిజయానికి కారణమైన విద్యార్థులని కరాటే మాస్టర్ టి.మోహన్ కృష్ణని అభినందిస్తున్నామన్నారు.

బాబు పవన్‌వి నిలకడలేని రాజకీయాలు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : టీడీపీ అధినేత చంద్రబాబు జనసేనాని పవన్‌కళ్యాణ్‌వి నిలకడ లేని రాజకీయాలు అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ దివ్యాంగుల జిల్లా అధ్యక్షులు చల్లా రామయ్య తెలిపారు. పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో రామయ్య మాట్లాడుతూ జనసేన పార్టీ పెట్టి 15 ఏళ్ళు అవుతున్నా స్వంతగా ప్రయత్నించకుండా ఏ పార్టీ ప్యాకేజీ ఇస్తే ఆ పార్టీలకు పల్లకీలు మోసే పవన్ కళ్యాణ్ జనసేన నాయకులను రాష్ట్రప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని విమర్శించారు. బాపట్లలో సామాజిక సాధికార బస్సు యాత్ర కార్యక్రమాన్ని జిల్లా సాధకుడు ఎమ్మెల్యే కోన రఘుపతి సుమారు 5 వేల మంది ప్రజలతో విజయవంతం చేస్తే బాపట్ల జనసేన పార్టీ కార్యాలయం నుంచి కొంతమంది చేసిన విమర్శలను ఖండిస్తున్నామన్నారు. ఖబడ్దార్ నోరు అదుపులో పెట్టు కోని మాట్లాడలని లేకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరిం చారు..2024లో పెత్తందారులకు పేదప్రజలకు జరుగబోతున్న యుద్ధంలో సిఎంగా మళ్ళీ జగనన్నను చేసుకునేందుకు కృషిచేస్తామని మళ్ళీ మూడోసారి ఎమ్మెల్యేగా కోన రఘుపతిని భారీ మెజారిటీతో గెలుపించుకుంటామని తెలిపారు. జిల్లాలో ఉన్న అన్ని నియోజకవర్గాల వైసీపీ అభ్యర్థులను గెలిపించుకొని బాపట్ల జిల్లా జగనన్న అడ్డాగా చేసుకుని తీరుతామని చల్లా రామయ్య తెలిపారు.

దైవ ప్రార్థనే ఆధ్యాత్మిక ఆయుధం

విశాలాంధ్ర - యద్దనపూడి : ప్రతి మనిషి ఆధ్యాత్మిక ఆయుధాలైన ప్రేమ, కరుణ,దయాగుణం నీతి కలిగి ఉన్నప్పుడే దేవుని మార్గంలో పయనిస్తున్నాడని అర్థమని,అలాంటి వ్యక్తికి దేవుడు కృపా కటాక్షం ఎల్లప్పుడూ ఉంటాయని కడప అమీర్ దర్గా 11వ పీఠాధిపతి హజరత్ ఖ్వాజీ సాయేషా అరిపుల్లా హుస్సేన్ అన్నారు. పూనూరు గ్రామంలో నూర్ భాషా సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన మాబు సుభాని గార్మి జెండా చెట్టు ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత గార్మి జెండా చెట్టు వద్ద గంధం ఉంచి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం భక్తులను ఆశీర్వదిస్తూ దేవుని కృప కటాక్షాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని ప్రార్థన నిర్వహించారు. కార్యక్రమంలో ఎండ్లూరి అహ్మద్, షేక్ పీర్ సాహెబ్, ఖాసిం సాహెబ్, హుస్సేన్, పెద్ద ఆంజనే యులు, శ్రీను, ఇమాం సాహెబ్ పరిసర గ్రామాల నుంచి భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

8న విద్యాసంస్థల బందును జయప్రదం చేయండి

విద్యార్థి యువజన సంఘాల పిలుపు

విశాలాంధ్ర-కనిగిరి : విశాఖ ఉక్కు పరిరక్షణలో భాగంగా కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు, ప్రకాశం జిల్లా యూనివర్సిటీ, ట్రిబుల్ ఐటీలకు శాశ్వత భవనాలు ఏర్పాటు చేయాలని కోరుతూ నవంబర్ 8వ తేదీన జరిగే విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని కోరుతూ విద్యార్థి యువజన సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం కనిగిరి దర్శి చంచయ్య భవన్‌లో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక హోదా విభజన హామీలు అమలు చేయకుండా రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిందని, రాష్ట్రంలో ఉన్న విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటుపరం చేసి మరోసారి ఆంధ్ర ప్రజలకు అన్యాయం చేస్తుందన్నారు. ప్రకాశం జిల్లాకు విద్య హబ్‌గా గుర్తించి యూనివర్సిటీ ఏర్పాటు చేసి శాశ్వత భవనాలు ఏర్పాటు చేయాలన్నారు. విశాఖ ఉక్కు ఉద్యమం ప్రారంభించి 1000 రోజులైనా సందర్భంగా ఈ బంద్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ బందుకు జిల్లాలోని అన్ని విద్యాసంస్థలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ కనిగిరి మండల కన్వీనర్ సయ్యద్ ఇఫ్రాజ్, కనిగిరి పట్టణ కో- కన్వీనర్ నాగూర్ భాష, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పుట్టా సుబ్బారావు. ఏఐవైఎఫ్ నాయకులు మీరావలి. ఎస్ ఎఫ్ఐ మండల కార్యదర్శి యం.మధు, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి నరేంద్ర, కమిటీ నాయకులు నారాయణ టీఎస్ ఎస్ఎఫ్ కనిగిరి నియోజకవర్గం అధికార ప్రతినిధి శ్రవణ్ కొమ్ముల, వంశి వేముల, మార్టిన్ తదితరులు పాల్గొన్నారు.

ఆముదంలో యాజమాన్య పద్ధతులతో అధిక లాభాలు

విశాలాంధ్ర-తాళ్లూరు : ఆముదం పంటలో యాజమాన్య పద్ధతులు పాటించినట్లయితే మంచి దిగుబడిని సాధించడంతోపాటు, అధిక లాభాలు పొందవచ్చు అని మండల వ్యవసాయాధికారి బి ప్రసాదరావు అన్నారు. మండల కేంద్రమైన తాళ్లూరులో సోమవారం క్షేత్ర పర్యటన సందర్భంగా ఆయన ఆముదం పంట పొలాలను పరిశీలించారు .ఈ సందర్భంగా రైతులకు అవగాహన కలిగిస్తూ ఆముదం పంటలో ప్రధానమైన మొక్క భాగాన్ని ఉంచి మిగతా కొమ్మల తలలు తెంచినట్లయితే మొక్క ఏపుగా పెరగడంతో పాటు ఆముదం గెలలు కూడా అధికంగా తయారై అధిక ఆముదం పంట దిగుబడి లభిస్తుందని ఆయన తెలిపారు. ఆముదం పంట వేసిన 50 రోజుల తర్వాత మొదటి మొక్కను, మరో ఐదు రోజుల తర్వాత తదుపరి మొక్కలను తృంచినట్లయితే మంచి ఫలితాలు లభిస్తాయి అని ఆయన తెలిపారు. మొక్క ఏపుగా పెరగడానికి తగిన అవకాశాలు కల్పించి తగిన యాజమాన్య పద్ధతులు పాటించి నట్లయితే ఆముదం పంటలో అత్యధిక దిగుబడి పొందవచ్చు అని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు నాగరాజు నాయక్, రైతులు పాల్గొన్నారు.

నేడు ఏఐటీయూసీ 104వ వార్షికోత్సవ వేడుకలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కనిగిరి : కేంద్ర కార్మిక సంఘం ఏఐటీయూసీ 104వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం జరుగుతాయని జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ యాసిన్ సోమవారం కార్మిక ట్రేడ్ యూనియన్లకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం మధ్యాహ్నం మూడు గంటలకు కనిగిరి మున్సిపల్ కార్యాలయం నుండి దర్శి చెంచయ్య భవన్ వరకు కార్మికులతో భారీ ర్యాలీ ప్రదర్శనతో పాటు గార్ల పేట బస్టాండ్ వద్ద బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈ బహిరంగ సభకు రాష్ట్ర ఏఐటీయూసీ అధ్యక్షులు ఆర్ రవీంద్రనాథ్‌తో పాటు జిల్లా నాయకులు పాల్గొం టారని తెలిపారు. వైసిపి ప్రభుత్వంలో కార్మికులు కనీస వేతనాలు లేక ఉద్యోగ భద్రత లేక ఇక్కట్లు ఉన్నారని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వక పోవడంతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో పని చేస్తున్న అంగన్వాడి, ఆశ, మధ్యాహ్నం భోజన కార్మికులు, వైద్య మిత్రులకు, స్వచ్ఛభారత్ కార్మికులకు, ప్రభుత్వ పాఠశాలల ఆయాలకు కనీస వేతనాలు సౌకర్యాలు పెంచకుండా పని భారాన్ని పెంచుతూ వేధింపులకు గురి చేయటం దారుణం అన్నారు. సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ల నాయకులు, కార్మికులు, ప్రజా సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఎస్సీ, ఎస్టీ కేసుల్లో రిలీఫ్ వెంటనే మంజూరు చేయాలి

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ఎస్సీ ఎస్టీ కేసుల్లో బాధితులకు రావలసిన రిలీఫ్ ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని, మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు సుజన్ మాదిగ డిమాండ్ చేశారు. ఈరోజు ఒంగోలులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, గత మూడు నెలలుగా రాష్ట్రవ్యాప్తంగా, ఎస్సీ, ఎస్టీ కేసుల్లో రావాల్సిన రిలీఫ్ లు రాష్ట్ర ప్రభుత్వం నిలిపి వేసిందని, ఆయన అన్నారు. అందరికీ అన్ని చేశామంటున్నా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం, ఎస్సీ, ఎస్టీల విషయంలో, నిర్లక్ష్యం విడనాడాలని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో ఇప్పటి వరకు, 50 కోట్లు వరకు ఎస్సీ, ఎస్టీ రిలీఫ్ ఆగిం దని, వాటిని వెంటనే మంజూరు చేయాలని ఆయన కోరారు. అదే విధంగా ఎస్సీ ఎస్టీ కేసుల్లో రిలీఫ్ ఆలస్యం అవుతుందనవలన, ముద్దాయిలు బాధితులను ప్రలోభ పెడుతున్నారని, ఆయన అన్నారు. దళితుల మేనమామ అని చెప్పుకుంటున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, దళితుల విషయంలో నిర్లక్ష్యం వహించడం తగదని, సుజన్ మాదిగ అన్నారు. దళిత సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు వెంగళరావు మాట్లాడుతూ, వెంటనే రిలీఫ్ మంజూరు చేయాలని, లేని పక్షంలో రాబోవు ఎన్నికల్లో దళిత, గిరిజనులు ఆలోచించ వలసి వస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్ర మంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి సీని యర్ నాయకులు ఆంజనేయులు మాదిగ, దళిత సాంస్కృతిక నాయకులు చిట్టి మాల సంపత్, ఎమ్ఎస్‌పిఎస్ నాయకులు అజయ్ మాదిగ, రాజారావు మాదిగ, అభిషేక్ మాదిగ, శేఖర్ మాదిగ, కుమార్ మాదిగ, శిఖామణి మాదిగ, ఎన్జీవో నాయకులు జయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

గుంటి గంగ దేవాలయ ట్రస్ట్ చైర్మన్‌గా కొసనా గురుబ్రహ్మం

పదవీ ప్రమాణ స్వీకారం చేస్తున్న చైర్మన్, సభ్యులు

విశాలాంధ్ర-తాళ్లూరు : గుంటి గంగ దేవాలయ ట్రస్ట్ చైర్మన్ గా తూర్పు గంగవరం పంచాయతీ పరిధిలో సోమవరపాడు గ్రామానికి చెందిన కొసనా గురుబ్రహ్మం నియమితులయ్యారు. తూర్పు గంగవరం పంచాయతీ పరిధిలోని గుంటి గంగ దేవాలయంలో దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో చైర్మన్ గా కోసనా గురుబ్రహ్మం ,ఇతర కమిటీ సభ్యులు సోమవారం పదవి ప్రమాణ స్వీకారం చేశారు .దేవాలయ కమిటీ ట్రస్ట్ సభ్యులుగా తిరుమల శెట్టి సత్యవతి, కోసనా కోటేశ్వరమ్మ, పి ఆదిలక్ష్మి ,మొన పాటి జ్యోతి, గుడిపాటి వెంకట్రావు, గొల్లపాటి చిన్న యలమంద, మాచవరపు అంజమ్మ, పాలపర్తి కోటేశ్వరరావు, తదితరులు పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. మితభాషిగా, సీనియర్ రాజకీయవేత్తగా ,మంచి వ్యక్తిగా గుర్తింపు పొందిన కొసనా గురుబ్రహ్మం గుంటి గంగ దేవాలయ ట్రస్ట్ చైర్మన్ కావడం సంతోషదాయకమని పలువురు ఆయనను అభినందిస్తూ తెలిపారు. దేవాలయ అభివృద్ధికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, స్వార్థపూరిత వ్యవహారాల జోలికి వెళ్లకుండా, అందర్నీ కలుపుకొని సమన్వయంతో దేవాలయ బాగు కోసం కృషి చేస్తానని గురుబ్రహ్మం ఈ సందర్భంగా అన్నారు .ఈ కార్యక్రమంలో మాజీ దేవాలయ ట్రస్ట్ కమిటీ చైర్మన్ కటకంశెట్టి శ్రీనివాసరావు, సొసైటీ అధ్యక్షులు యాడిక యల్ల మందా రెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ కాశిరెడ్డి, దేవదానం, దేవాదాయ శాఖ సిబ్బంది, గ్రామస్తులు, పాల్గొన్నారు.

చైర్మన్‌గా ఎన్నికైన కోసనా గురు బ్రహ్మం

రూట్ సిటీ సంస్థ ద్వారా మహిళలకు శిక్షణ

విశాలాంధ్ర-తర్లుపాడు : మండల కేంద్రమైన తర్లుపాడులోని స్థానిక పట్టా బి రామ స్వామి ఆలయ ప్రాంగణంలో డ్వాక్రా గ్రూపు మహిళలకు ఏ పీఎండి పిచ్చే ఆధ్వర్యంలో రూట్ సిటీ సంస్థ ద్వారా మహిళా గ్రూప్ సభ్యులకు శిక్షణా తరగతులు నిర్వహి ంచడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ సూ రెడ్డి భూలక్ష్మి సుబ్బారెడ్డిలు, గ్రామ సర్పంచ్ పల్లె పోగు వరాలు, మండల కోఆప్షన్ సభ్యులు ఎస్కే అక్బర్ అలీ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభాధ్యక్షులు ఏపీ ఎండి పిచ్చయ్య మాట్లాడుతూ గ్రామంలోని నాలుగు గ్రామ సంఘాలలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశామన్నారు ఈమహిళా సంఘ సభ్యులకు ప్రాజెక్ట్ అన్ని రకాల విషయాల పైన రూట్ సిటీ సంస్థ ద్వారా నిర్వహిస్తున్న శిక్షణల గురించి సంఘ సభ్యులకు వివరిం చడం జరుగుతుందన్నారు. అనంతరం ఎంపీపీ సూ రెడ్డి భూలక్ష్మి రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ మహిళా సంఘ సభ్యులు అందరూ ప్రభుత్వం ద్వారా అందిస్తున్న అన్ని రకాల రుణాలు నుండి యూనిట్ల లోన్లు తీసుకొని ఆర్థికంగా అన్ని విధాలుగా మహి ళలు అభివృద్ధి చెందాలని కోరారు, రోడ్ సిటీ సంస్థ నుండి వచ్చిన నాగేంద్ర మాట్లా డుతూ మహిళా సంఘ సభ్యులకు కుట్టుమిషన్లు, ఎంబ్రాయిడింగ్ శిక్షణ ద్వారా నెల రోజుల ఒంగోలులో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ నవం బర్ 8వ తేదీ నుండి కొత్తగా బ్యాచ్ ప్రారంభించబడుతుందని ఈ అవకాశాన్ని మహిళా సంఘ సభ్యులు ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ పల్లె పోగువ రాలు, కోఆప్షన్ సభ్యుల అక్బర్ అలీ, ఏపి ఎం, డి పిచ్చయ్య, ఎల్ సి సీసీ నాగభూ షణం సాయిలు సిసి గ్రామ సంఘ వివో ఏలు గ్రూపు లీడర్లు సభ్యులు పాల్గొన్నారు.